# <u>పత్రికా ప్రకటన</u>

తేది.01.09.2017.

## <u>రాత్రి గస్తీలో దొంగలను పట్టుకున్న సిబ్బందికి ప్రశంస</u>

రాత్రి గస్తీలో సమయస్ఫూర్తితో వ్యవహరించి, చోరీ సొత్తుతో ఆటోలో పారిపోతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకుని విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ శ్రీ ఎస్.నరేష్ మరియు హోంగార్డు శ్రీ ఎల్.ఎస్.చిరంజీవిలను ది.1.9.17న నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, రివార్డును అందించి ప్రోత్సహించడం జరిగింది.

ది.1.9.17న రాత్రి సుమారు 1 గంట సమయంలో సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 4వ నెంబరు బీట్‌లో పోలీస్‌కానిస్టేబుల్ ఎస్.నరేష్ (నెం.2867) మరియు హోంగార్డు ఎల్.ఎస్.చిరంజీవి (నెం.1011)లు రాత్రి గస్తీ విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా బుడమేరు కట్ట వద్ద గస్తీలో తిరుగుతున్న సమయంలో ఆటుగా (ఏపి 16 టి.హెచ్.0552) సి.ఎన్.జి. ఆటో వేగంగా వెళ్లడాన్ని గమనించి అనుమానంతో ఆటోను ఆపి డ్రైవర్‌ను మరియు లోపల ఉన్న వ్యక్తులను ప్రశ్నించడంతో పొంతనలేని సమాధానం చెప్పారు. ఈ నేపథ్యంలో ఆటోలోపల ఎల్.ఈ.డి. టి.వి. ఉండటం గమనించి అనుమానం కలిగి టి.వి. ఎవరిదని విచారించడంతో బుడమేరు కట్ట వద్ద ఒక ఇంట్లో నుండి దొంగిలించి ఆటోలో పారిపోతున్నట్లు వెల్లడైంది. అనంతరం పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించి తద్వారా వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగింది.

విధి నిర్వహణలో సమర్ధవంతంగా వ్యవహరించి దొంగిలించిన చోరీ సొత్తుతో ఆటోలో పారిపోతున్న నేరస్థులను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ కానిస్టేబుల్ శ్రీ ఎస్.నరేష్ (నెం.2867) మరియు హోంగార్డు శ్రీ ఎల్.ఎస్.చిరంజీవి (నెం.1011)లను ది.1.9.17న నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, రివార్డును అందించి ప్రోత్సహించడం జరిగింది.

-- xx --